# ఆశాకిరణం

రచన:
కుమారి సి. హెచ్, కనకరత్న

అదొక చిత్రపటం. ఆ చిత్రపటంపై అనంతమైన సముద్రంపై పయనిస్తున్న ఒక నావ. అగాధమైన, అంతు తెలియని ఆ సముద్ర గర్భంలో, ఎన్ని జీవరాసులు కాపురమున్నాయో, ఎంత ఖనిజ సంపద నిక్షిప్తమై వుందో ఎవరికీ అంతుపట్టదు. అంతు తెలిసినా, సముద్రం లోతు తెలుసు తెలుసుకోవడం సాధ్యం కాదు...

మహోధృతంగా పైకి వేస్తున్న ఆ సముద్ర పుటలలు కూకటివ్రేళ్ళతో పెళ్ళగించి, తన విశాలగర్భంలో దాచుకోగల శక్తివంతమైనవి. ఆ అలల తాకిడికి తట్టుకోగల వస్తువు ఈవిశ్వంలోనే కాదేమో!...

ఆ చిత్రంలో కనిపిస్తున్న దృశ్యం...


కనుచూపు మేర ఎటు చూసినా, అలలతో హోరుమనే సముద్రం తప్ప, చుట్టూ ఏమీకనిపించదు. ఆ సముద్ర మధ్యలో ఒక నావ. అది ప్రయాణీకులతో నిండి వుంది. నావికులు దాని కిరువైపులా కొయ్యతెడ్లనువేస్తూ, అది చాకచక్యంగా దానిని నడుపుతున్నారు. తోటి ప్రయాణీకులు ఆ నావికులనైపుణ్యానికి అచ్చెరువందుతున్నారు. ఆ నావ నిండు గర్భిణిలా ఆ సముద్ర మధ్యన సాగిపోతోంది...

ఇంతలో గాలి నెమ్మదిగా ప్రారంభించింది. రానురాను మహోధృతంగా వీచసాగినవి. నావలోని ప్రయాణీకులు భయంతో అటు నిటు తిరుగుతున్నారు. నావికులకు ఇదేమీ అర్థంగాక గారుగా తెడ్లను వేస్తున్నారు. కానీ, మరుక్షణంలో నిశ్శబ్ధంగావున్న ఆ అలలపై తుఫాను ప్రారంభమయింది...చుట్టూ కటిక చీకటి... దానికితోడు ఆకాశమాతా మేఘావృతమైంది చిన్న మిల్లు ప్రారంభించింది. అది రానురాను పెనుగాలితో కూడి కుంభవృష్టిగా మారిపోయింది. ఆ నావలోని ప్రయాణీకులు ప్రాణాలను అరచేత పెట్టుకుని, దిక్కులు చూస్తూ కూర్చున్నారు. భయంకరంగా పైకి లేస్తున్న అలల తాకిడికి తట్టుకోలేని నావ ఒక్కసారిగా వూగిపోవ నారంభించింది. నావలో హాహాకారాలు చెలరేగాయి.

నావికులకు నావను నడళడం ఇక సాధ్యంగాక, ధైర్యం కోల్పోయి దేవుని ప్రార్థించసాగారు. మరుక్షణం భయంకరశబ్దంతో వీచిన తుఫానుగాలికి, నావ అటు నిటుకొని, ఒక్కసారిగా పైకెగసి సముద్రగర్భంలో మునగసాగినది...నావలో అలజడి ప్రారంభమయింది. నావలోని ప్రయాణీకులు చేతులు జోడించి అంతిమక్షణంలో దేవుని ప్రార్థిస్తూ నిలుచున్నారు...తదేకంగా ఆ చిత్రంవైపు చూస్తున్న ప్రకాశం కళ్ళనుండి అశ్రువులు జలజలా రాలాయి. అటువంటి చిత్రం వేసిన చిత్రకారుని ప్రతిభకు ఆశ్చర్యపోకుండా వుండలేకపోయాడు...అతని జీవితంకూడ అల్లకల్లోలమైన నావలాగే సాగిపోయింది...

× × ×

అవి తన చిన్నతనం రోజులు. మరచిపోదామన్నా మరపు రాకుండా కళ్ళకు కట్టినట్లు కనిపిస్తోన్నాయి. కష్టం తప్ప సుఖంలే[illegible] తెలుసుకో బ్రతుకేవిస్సారమ[illegible]




నిందించి ప్రయోజనం...జీవితం మొదటి దశ లోనే విధి వక్రించింది...మరల ఆ చిత్రంవైపు చూసి, భారంగా నిట్టూర్చాడు ప్రకాశం... తను, హైస్కూల్లో బడి పంతులు. "బ్రతక లేక బడి పంతులు" అన్న సామెత తనపట్ల మరో మారు ఋజువయింది. అదిలో తన తండ్రికూడ బడి పంతులు ఉద్యోగమే చేసాడు...తమ తండ్రిగారి కాలంలో ఉన్నంతలో ఏలోటూ లేకుండా దివ్యంగా వెలిగి పోయింది తమ కుటుంబం. స్కూలు ఫైనలు పరీక్షలు అయి పోయాయి. ప్యాసయినాడు, తనూ, పొంగి పోయాడు. తన తండ్రి ఇటుపై ఏం చేస్తావని అడిగాడు తనను. తను ఇంకా పైకి చదవా లని వుందని అనగా, సరేనని అంగీకరించాడు తండ్రి. తనకు మాష్టరుగిరీ తప్పినందుకు పొంగి పోయాడు తనూ...

కానీ, అది దురదృష్టమేమో; విధి నిర్ణ యం; విపరీతమయిన గుండెపోటుతో ఆ [...]తే, హఠాత్మరణానికి గురి [...] త్సంఘటనకు తనకు లోకమే చీకటయింది. భోరుమని విలపించాడు తను. అనుకోని ఈ సంఘటనకు తన మనసు చెదిరి పోయింది... కానీ, తన ఆశలూ, ఆశయాలూ, నమ్మ కాలూ సమూలంగా నాశనమయ్యాయి... ఉన్న ఒక్క చెట్టు అంత ఆధారమూ పోయి కుటుంబ బాధ్యత తన బుజాలపై పడింది...

'ఇంత చిన్నతనంలోనే ఇంత కష్టం కలి గించావు భగవాన్!" అని విలపించాడు తను. తల్లి, తను, తమ్ముడు. ఈ ముగ్గిరి పోషణభారం వహించాలి యిపుడు...

ఆఖరికి ఒక నిశ్చయానికి వచ్చాడు తను... అతిప్రయత్నంమీద ఒక కంపెనీలో అటెండ రుగా కుదిరాడు వారిచ్చే అరవై రూక లతో గుట్టుగా కాలం గడుపుతోన్నాడు. కానీ, తనను దురదృష్టం ఆవరించింది. ఆ కంపెనీ మానేజరుతో మాటరావడం వల్ల అది కాస్తా వదులుకోవలసి వచ్చింది. మరుక్షణం తన జీవ నాధారం అయిన ఆ పని కాస్తా వూ[...] పో[...].

M S [...]
P. B. Ne[...]

ఈ పరిస్థితికి నివ్వెరపోయాడు తను. జుట్టు పీక్కున్నాడు...పిచ్చిగా అరవాలనిపించింది... తనను కష్టాలు వెన్నంటి తరిమాయి. అనతి కాలంలోనే టైఫాయిడ్ తో తల్లి విషజ్వరంతో తల్లి విషజ్వరంతో తమ్ముడు తనను ఈ ప్రపంచంలో ఏకాకిగా చేసి, ఈలోకాన్నే వదలి పోయారు.

తన వెన్ను విరిగినంత పనయింది. లోకం అంతా అంధకారమయినట్లయింది. ఈలోకంలో తను ఒంటరిజీవి అయ్యాడు...భయంతో, అధైర్యంతో కంపించి పోయాడు తను. హే! భగవాన్!

ఏమిటీ పరీక్ష. ఈలోకంలో నన్ను మాత్రం ఎందుకు మిగిల్చావు. నన్ను కూడ నా వారితో పాటే తీసుకోలేకపోయావా! అని విలపించాడు. కానీ, ఫలితం మాత్రం శూన్యం...

రోజులు మాత్రం భారంగా గడుస్తున్నాయి.

అటువంటి కష్టసమయంలో తన తండ్రి సమయంలో తన్న తండ్రి అన్నమాటలు గుర్తుకు వచ్చాయి తనకూ. 'నీవూ, నీ జీవితంలో బ్రతకలేననేభావం నీ మనసులో కలిగినపుడు; బడి పంతులు ఉద్యోగం చెయ్యి. బడి పంతులు అనే మాటను నీవు ఎపుడూ నిర్లక్ష్యం చెయ్యకు. దేశంలో ఇపుడున్న నిరక్ష్యరాస్యతను, కొంతలో కొంతయినా, నిర్మూలిస్తున్నాననే, గర్వమూ ఆత్మసంతృప్తి కలుగుతాయి. అలాగ కూడ కాని నాడు నీవు నీజీవితంలో బ్రతకలేవూ.' అని తన తండ్రిగారు అన్నమాటలు ఆ ఆపదసమయంలో జ్ఞప్తికి వచ్చాయి.

ఆ ఒకే ఒక పట్టుదలతో, ఎన్నో కష్టాలకు ఓర్చి, ట్రైనింగు స్కూల్లో సీటు సంపాదించుకున్నాడు వారిచ్చే స్టైఫండ్ మీద, రెండేళ్లు ట్రైనింగు పాసయినాడు...ఈనాటికి తన కలలు ఫలించాయి...ఒక ఎలిమెంటరీస్కూల్లో ఉపాధ్యాయుడుగా నియమించింది. ప్రభుత్వం. కానీ, ఏం ప్రయోజనం కలిగింది తనకూ... తోడు-నీడ లేని బ్రతుకు తనది; 'నా' అన్న వారులేని ఎడారి జీవితం తనది. ఈనాటి తన ఉన్నతిని చూసి, ఆనందించడానికి తన వారెవరున్నారు...తన బ్రతుకులో సారంలేదు-జీవితమంటేనే ఏదో న్యూనత...అటువంటి అయోమయ పరిస్థితిలో వెంకటరామయ్యగారి పరిచ

(తరువాయి 69వ పేజీలో)

BRK TOWELS MDU

Our Hearty Diwali Greetings
Our Patrons and Well Wishers!!
1967 SILVER JUBILEE YEAR !!
Manufacturers &
Merchants
Of

B. R. KRISHNAIER & SONS
16, Mahal 4th Street,
MADURAI-I (S. I.)
Gram "BEYARKAY" :: Phone: 4375 &

"MANOHAR" SAREES
MADE IN INDIA

(46వ పేజీ తరువాయి)

యం, అదృష్ట దీపికలు తనకు కలిగింది. ఆయన కూడ అదే స్కూలులో ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నారు. వారి పరిచయంతో తనకు ఆదరణ లభించింది. తన బ్రతుక్కి ఒక దారి దొరికినట్లయింది. వెంకటరామయ్యగారి ప్రాపకంతో వారి యింట్లోనే వుంటూ, తనఉద్యోగ జీవితం సాఫీగా సాగిపోతోంది. కానీ...

ఏదో ఒకలోటు, ఆశాభంగం కలుగుతోన్నాయి తనకూ. ఏదో దొరకని వ్యక్తిలా అవస్తపడుతున్నాడు తనూ. అదిఏమిటో అర్థం కాదు...

× × ×

ఆనందంగాదొర్లిపోతోన్న తన నిజజీవితంలో ప్రణయమూర్తిగా ప్రవేశించింది మాలతి... వెంకటరామయ్యగారి గారాబు కుమార్తె. అరమోడ్పు కన్నులతో అర్థించింది... వేసుకుంది తన హృదయంలో కాస్త చోటిమ్మని...

గతించిపోయిన అనుభవాల జీవితంతో కరువు గట్టిన తన మనసు మాలతి కన్నీటి వేడితో కరిగిపోయింది...ఆమెపై ఎందుకో చెప్పలేని జాలి కలిగింది తనకూ. .పాపం! మాలతి చదువు, సంస్కారం అణకువ కలిగిన యువతి. ఆమెకు తగిన వరుణ్ణే వరించవలసిన మాలతి, మాస్టరు గిరీ వెలగబెడుతున్న తనను ప్రేమించడం ఎంత హాస్యాస్పదం?...అదేనేమో, ప్రేమ అనేపదానికి వున్న మహాత్మ్యం ..

రోజులు గడుస్తున్న కొద్దీ వెంకటరామయ్యగారికి ఈవిషయం తెలిసిందో ఏమో తనను పిలిపించారు. వారి మాటను కాదనలేక వారి వద్దకు తనే స్వయంగా వెళ్లాడు. గదిలో ఈజీ చైర్‌లో పడుకుని, దీర్ఘాలలోచనలో మునిగిన వెంకటరామయ్యగారు తన అడుగుల చప్పుడు విని తలెత్తి చూశారు.

ప్రకాశం...ఇలావచ్చి కూర్చో, అంటూ తన పక్కనే వున్న ఖాళీ కుర్చీ నొకదాన్ని చూపించారు. మౌనంగా వెళ్ళి కూర్చున్నాడు తను. క్షణాలు నిశ్శబ్దంగా దొర్లిపోతోన్నాయి...ఆ నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ, (ప్రకాశం,...మామాలతిని నువ్వు మనస్ఫూర్తిగా ఏలుకుంటావా?... మీ ఇరువురి పరిస్థితిని అర్థం చేసుకున్నాను. అలా అని నీవు నాకు మాట యిచ్చిన పక్షంలోమాలతిని యిచ్చి వివాహం చెయ్యడానికి నాకు ఎటువంటి అభ్యంతరమూ లేదు. సలక్షణంగా మీ ఇరువురినీ ఏకం జేస్తాను! ఏమంటావు ప్రకాశం? అని అడిగారు.

క్షణకాలం తన ముఖం వంకచూసి, మరల అన్నారు. అలవిమాలిన పంతాలకుపోయి, పసివారి మనసులను ఛిన్నాభిన్నం చేస్తే, ప్రయోజనం లేదని తెలుసు. అందుకు జీవితాంతమూ బాధపడక తప్పదు. అని అన్నారు వెంకటరామయ్యగారు భారంగా నిట్టూర్చి... వారి అభిప్రాయానికి తాను పొంగిపోలేదు. 'సరేమీ యిష్టం,' అని మౌనంగా తన అంగీకారాన్ని తెలిపాడు...యిప్పటికీ ఆ సంభాషణ తన మన మనసులో ఓమూల నుండి మెదలుతూనే వుంది. దానితో తన జీవితంలో విషాదకర అధ్యాయం ముగిసిందనుకున్నాడు. ఎంతో మురిసి పోయాడు తను...

కానీ, అక్కడే పొరపాటు పడ్డాడు తను.

పొరపాట్లు ఏనేవి ఎవరికైనా సహజమే మరి!...

× × ×

కాలచక్రంలో రెండు సంవత్సరాలు అవలీలగా పరుగులు తీసాయి మాలతి, ఒక శుభోదయాన, ముద్దులమూటగట్టే అందాల పాపిడికి జన్మ యిచ్చింది. చెప్పరాని సంతసంలో మునిగి పోయాడు తను...

ప్రతిరోజులాగునే ఆ రోజున కూడా. స్కూలు అవగానే యింటికి వచ్చాడు అతను. ఎప్పుడూ కళకళలాడుతుండే తమ యిల్లు, ఆ సాయంత్రం ఎందుచేతనో మూగబోయినట్లుంది.

రోజూ తను యింటికి వచ్చే సమయానికి చిరునవ్వు చిందిస్తూ ఎదురయ్యే మాలతి ఆ రోజున ఎదురు రాలేదు. సరికదా, గుమ్మంలో నిలుచున్న జాడయినా లేదు...లోనికి అడుగు పెట్టాడు తనూ. ఎదురుగా కనిపించిన దృశ్యం, పైముసుగు పెట్టుకుని పడుకుని వుంది మాలతి. మంచం ప్రక్కనే స్టూలుపై మామగారు దీనవదనంతో కూర్చుని వున్నారు. పరిస్థితి అర్థమయింది తనకూ...

నాటి ఉదయం, స్కూలుకు వెళ్లినపుడు చిరునవ్వుతో సాగనంపిన మాలతికి, సాయంత్రానికల్లా ఎటువంటి పరిస్థితి కలిగింది. ఇదే కాబోలు విధి నిర్ణయమంటే!...

హే భగవాన్!...ఏమిటీ పరీక్ష?...అనుకున్నాడు తను మనసులోనే. వారం గడిచినా మాలతి జ్వరం తిరుగు ముఖం పట్టలేదు. సరిగోరుచుట్టుపై రోకలి పోటులా టైఫాయిడ్ లోకి దించి వేసింది. అహోరాత్రులు ఆరోగ్యం కొరకు పాటు పడ్డాడు తనూ, తను యాంత్రికంగా స్కూలుకి వెడుతున్నాడు వస్తున్నాడు.

మార్పులేని గానుగెద్దు జీవితం తనది. ఒక నాటి అర్థరాత్రి అందరూ గాఢ నిద్రాదేవి ఒడిలో వున్న సమయంలో 'తన' అనుకున్న వారినందరినీ విడచి, పసుపుకుంకుమలతో పాపాలకు అందని సుమారలోకాలకు తరలి పోయింది మాలతి...ఊహింపరాని, ఈ అవాంతరానికి, తన హృదయం బ్రద్దలయిపోయింది. తన చిరునవ్వుతో కష్టాలను మరపించి, తన జీవితభాగస్వామినియైన మాలతి యికలేదు. తమ ప్రేమచిహ్నంగా ఉదయించి, తమ మదిలో ఆశాకిరణమై వెలుగుతున్న ఆ పసిపాపం కోసం తప్ప, ఇక ఎవరికోసం తను బ్రతకాలి?...ఎన్నో ఆశలతో, నిండిన తన మనసు ఏకమవడం అసంభవం...

తన జీవితంలో కష్టమనేది తప్ప శుభం లేదు. బ్రతుకే నిస్సారమయి పోయింది. ఇక తను ఎవరికి అవసరం? ఎవరి కోసం విలపించాలి? తను ఎవరికీ...తను...ఆఖరుకి ఈ ప్రపంచానికే అవసరం లేదేమో? కానీ, ఈ ప్రపంచాకే తను అక్కరలేక పోయినా. తన ఆశా కిరణం, తన మాలతి జ్ఞాపకార్థమై యిచ్చి పోయిన ఆ పసివాడికి, తండ్రిగా, సంరక్షకునిగా కనీసం ప్రాణాలతోనయినా వుండాలి. పసివాని భావి జీవితాన్ని తీర్చిదిద్ది, సమాజంలో ఒక ప్రయోజకునిగా, చెయ్యడానికయినా, తను, బ్రతికి వుండక తప్పదు...

"భగవాన్! ఎంత పెద్ద బాధ్యతను వప్పగించావు తండ్రీ!...అని గోడ నున్న వెంకటేశ్వరుని పటంవైపు తిరిగి భక్తితో నమస్కరించాడు...

ఊయలలోని పసిపిల్లవాని రోదనతో ఈ లోకానికి వచ్చాడు ప్రకాశం...!